


పసుపులేటి మల్లికార్జునరావు

# "వీళ్ళను ఎన్నుకోండి"

ఎన్నికల జోరు—

ఊరంతా హడావుడిగా వుంది. మైకులు—ద ప్రీసునుంచి తెచ్చిన రిక్షాలమీద. సినిమా పాటలతో. బుర్రకథల రికార్డులతో— గతుకుల రోడ్ల మీద రోదనా స్వరంతో— అదే పనిగా తిరిగిన వీథికే తిరుగుతున్నాయి. రంగురంగుల కరపత్రాలు మాటిమాటికీ గాలిలోకి ఎగురుతున్నాయి. చెప్పిందే చెప్పి. చెప్పిందే చెప్పి. మళ్ళీచెప్పి. మళ్ళీచెప్పి— చెప్పే వాళ్ళకి విసుగెందుకు లేదో గానీ. వినేవాళ్ళచెవులు పల్లులుపడిపోతున్నాయి.

ఈ హడావుడి అంతటికీ కారకులు— లోకనాథంగారు.

అంతకుముందీ గొడవలేదు. ఎందుకంటే— ఇదివరకు ఆయనా, ఇప్పటి ప్రెసిడెంటుగారూ— ఇద్దరే ఆ చుట్టుపక్కల జమాజెట్టీలూ. ఒక జట్టూ ! ఎదురూ, పోటీ లేదప్పుడు. పై వాళ్ళ మధ్యపచ్చిన పంపకాలు కుదరక— తలో పార్టీ లేవదీసినపుడు— ఏ పార్టీలో చేరాలన్న దానిమీద లోకనాథం గారికీ, ప్రెసిడెంటు గారికీ అభిప్రాయ భేదాలు వచ్చి— చెరొక పార్టీకి చీలిపోయేరు. ఆ పోవడంలో లోకనాథంగారు— జిల్లానుంచి ఓ మంత్రిగా రెలానూ కాబినెట్‌లో వున్నారు గనుక —ఎందుకయినా మంచిదని ఆ పక్షాన్నెన్నుకున్నారు.

మరి ప్రెసిడెంటుగారి కెవరి సపోర్టు వుందో తెలియదు.

ఎంత ఖర్చయినా సరే — ప్రతిపక్షం అభ్యర్థిని వోడించి తీరాలని లోకనాథంగారికి పైనుంచి చాలా గట్టి హెచ్చరికే వచ్చినట్లు ఓవికిడి. అందుకని — పదుల్థానంలో రెండంకెకు తగ్గని కొన్నివేల రూపాయలుకూడా అందాయని —మరొక పుకారు. అవేమోగానీ— ఇప్పుడు లోకనాథంగారు క్షణం తీరికలేని మనిషయిపోయేరు. తూనీగలాగా అస్తమానూ తిరిగే జీపూ. దానికి ఎంత కావలసినా— అంత పెట్రోలుకి బస్తీ బంకులో అరువుకాతా— ఆయన సొంతం గాక పోయినా, ఖాతరు చెయ్యకుండా తిరుగుతున్నారంటే మాటలుకాదు. సొంతం కాదు కనుకనే లెఖ్ఖలేదని ప్రెసిడెంటు పక్షంవాళ్ళు చెవులుకొరుక్కుంటేనేంగాక !

ఇక— లోకనాథంగారి మనుషులు సరేసరి... ...ఎక్కడ చూసినా సైకిళ్ళమీద. రిక్షాలమీద. బండ్లమీద— ఎట్లా వీలయితే అట్లా — ఊరంతా వాళ్ళమయమే అయిపోయింది. కొంతమంది— ఇప్పటి ప్రెసిడెంటుగారి హయాంలో జరిగిన అవకతవకలని— అన్యాయాలని మైకులో చెబుతూ వుంటే మరి కొంతమంది, అసలీ ప్రెసిడెంటుగారు ఎవరి సపోర్టువుంటే ఇంతవాడయ్యాడో వివరిస్తూ ఉన్నారు. ఊర్లో రోడ్లు వేయించటానికి మంజూరయిన డబ్బుని ఎలా నంజుకుని రోడ్ల నిండా గోతులు వదిలేశారో. స్కూలు పిల్లలకి వచ్చిన పాలడబ్బాలు ఎన్ని మింగేశారో. మంచి నీళ్ళ బావికి శాంక్షనయిన డబ్బునెలా గుటకాయ స్వాహా చేసిందీ, పై మరీ హెల్తుసెంటరుకి తిన

సైతం పంచి బడికి చేరవేస్తున్నారు. అంతే గాక— బుట్టలూ, తట్టలూ పలుగూ, పారలూ తెచ్చి రోడ్ల మీద గుంటలు పూడ్చటం. ఎప్పుడో రోడ్డు వేయించటానికి తెచ్చి ఊరిబయటే ఉండి పోయిన రోలరుని ఎడ్ల చేత లాగించి, అవసర మైతే తామూ లాగి దోవల్ని సమంగా రోలరు చేయించటం. ఇళ్ళలోని మురుగునీరు బజార్ల లోనికి వచ్చి అంతా గలీజు కాకుండా పక్క లకు గాడికొట్టి ఊరి బయటికి పోయేలా చేసేరు. శివుడిగుడి దగ్గర పాడుబడ్డ బావికి పూడిక తీసారు. పూరి గుడిసెల వాళ్ళకి— ఇంటి కప్పు కవి ఎండుగడ్డి సప్లయి చేశారు. ఎవరి పశువు లయినా తప్పిపోతే— శ్రద్ధగా వెతికించి అప్ప చెప్పారు. ఎవడో దిక్కులేని వాడు చచ్చిపోతే— ఘనంగా అంత్యక్రియలు కూడా చేశారు.

మళ్ళీ— రాత్రిపూట నాటకాలు, హరికథలు పురాణకాలక్షేపాలు. బుర్రకథలూ, భజనలు, సంతర్పణల్లాంటి వెన్నో ఏర్పాటూ చేశారు,

ఇవి గాక— లోకనాథంగారు హెల్తు సెంట రులో మరో లేడీ డాక్టరుకోసం తమ గ్రామా నికి రావలసిన కరెంటు ఆగిపోవడంగురించీ, వీలయితే— నాగర్జునసాగర్ కాలువను ఇటు మళ్ళించడానికి, పొదుపు. కుటుంబ నియంత్రణ ప్రచారావశ్యకతను, స్కూల్లో తరగతులను, ఉపాధ్యాయుల జీతాలను పెంచవలసిన అవసరం మీద బస్సుకి నేరుగా తారురోడ్డు వేయించవలసిన అగత్యం మీద— ఇంకా ఇటువంటి ఎన్నో అత్యావసరాలను గురించి— వెంటనే ఏర్పాటు చేయవలసిందంటూ — ఆయా ప్రభుత్వశాఖలకీ అమాత్యులకూ, సెక్రటరీలకూ— అన్నిటా ముఖ్య మంత్రిగారికో కాపీ— రిజిషరు పోస్టులో పంపిం చారు. అన్నీ ఒక ఏడాదిలో పూర్తయ్యేలా చూడ వలసిందంటూ. లేకపోతే తానే స్వయంగా రంగంలోనికి దిగి కల్పించుకోవలసి వస్తుందని కూడా- అందు చేర్చారు.

ఎన్నిచేసినా —ఇంకా చేయవలసినవి ఎన్నో మిగిలిపోయినట్లే వుంది. అన్నం ధ్యాస నిద్ర ధ్యాస కన్నా చేయాల్సిన వాటిధ్యాసే అన్నీ అపోయింది, పైగా— మొన్నీమధ్య పంచేసి పోయిన మంత్రిగారి ప్రతినిధి చేసిన ఉపదేశం జ్ఞాపకం వస్తే — గాలికూడా పీల్చుకోబుద్ధి వెయ్యదు.

ఆయనిలా చెప్పారు—

"మీ శాయశక్తులా కృషిచెయ్యండి. ఒక్కటి గుర్తించుకోవాలి ఈ జనానికి ఎంత చేసింద న్నది కాదు— కావలసింది. వీళ్ళకు డబ్బూ, తిండీ తప్ప —దేవుడు దిగొచ్చినా అఖ్ఖర్లేదు. ఇప్పుడు వోటువేస్తే— మళ్ళా ఓట్ల నాటకతప్ప— ముఖం చూడరని వాళ్ళెరుగుదురు. అందుకని — వాళ్ళు ఇప్పుడు, ఒక్కఓటువేసి— మీకు లాభంచేసి నందుకు, మీరు వాళ్ళకి లాభం చూపించాలి ... అదీ ఇప్పటికిప్పుడే !

లోకనాథంగారు. చేతులు పిసుక్కున్నారు.



గణపతిపూజ, చిత్రం : డి. జనార్దనరాజు, మహబూబ్‌నగర్

## "వీళ్ళను ఎన్నుకోండి"

బావమరిది భార్య అక్కకొడుకుని వేయించ టానికి మరో డాక్టరెవరూ రాకుండా ఎన్ని పైర వీలు చేశారో తన మాట వినవివాళ్ళని గూండా లతో తన్నించేసి ఎలా తన్నించేరో, పౌర హొచ్చాలు వచ్చిన వాళ్ళ ఇళ్ళ ధాన్యం కుప్పలూ ఎన్ని తగలేయించాడో, ఆయన కుమార రత్నం చదువు పేరుమీద పావనం చేసిన సారికొంపల జాబితా — ఒకటేమిటి సవా లక్ష లొసుగులన్నీ వెదికి వెదికి బయటికి తీస్తున్నారు,

చిత్రమేమిటంటే— ప్రెసిడెంటుగారు కానీ, ఆయన పార్టీవారు గానీ ఈ ప్రచారాన్నసలు పట్టించుకున్నట్లు లేదు. వాళ్ళు మామూలుగా— మీ వోట్లు మాకే వెయ్యండని ప్రచారం చేసు కుంటున్నారు...

లోకనాథం పార్టీవాళ్ళు- జనాన్ని ఆకర్షించ టం కోసం సాంఘిక సేవకి కూడా నడుం కట్టేరు, నడవలేని ముసలివాళ్ళకి చేయూత నిస్తున్నారు. ఊళ్ళోకి కొత్త వాళ్ళెవరయినా వస్తే— ఎట్లా వెళ్తే వాళ్ళపని సులువో చెబు తున్నారు. బడికిపోని ఆకతాయి పిల్లలకి నయానా, భయానా చెప్పి, చొక్కాలు, లాగులూ

కొన్ని నోట్ల కట్టలు చేతులు మారిపోయినయి.

ఎన్నికలు దగ్గరికి వచ్చేసినయి. త్వరపడక పోతే— ప్రెసిడెంటు కోడిపిల్ల నెగరేసుకు పోయే గద్దలా పొంచివున్నాడు.... ఆమాట తలుచుకునే సరికి లోకనాథంగారికి వెంపర్లెత్తి పోయింది. వెంటనే—

"రాముడూ!" అని పిలిచేరు.

రాముడొచ్చేడు.

"వెంకటేశునీ, కాశింనూ, దానియేలునీ పిలూ. వూళ్ళోకి పోవాలి! రాముడుపోగానే-ఇనప్పెట్టె తాళం చెవుల కోసం భార్యను కేకవేసేడు.

* * *

ఇనప్పెట్టెముందు కూచుని నోట్లకట్టలు లెక్క చూసుకుంటున్నాడు ప్రెసిడెంటుగారు.

"నీకింత శాణాతనమేంటిబావా! ఆ వతల లోగ్గాడు. ఎన్ని ఉచ్చాకూతలు ప్రచారం చేస్తన్నడు. బజార్ల తలెత్తేట్లున్నదాంట!" రవణయ్య ప్రెసిడెంటుగారికి ఇప్పుడు కుడి భుజమే గాక- బంధువుకూడాను.

ప్రెసిడెంటుగారు నిర్లక్ష్యంగా నవ్వేరు.

రవణయ్యకి కోపంవచ్చింది. "నవ్వునవ్వు! రాత్రి లోగ్గాడు డబ్బుతీసుకొని ఊరిమీద పడ్డాడు. ఎరికేనా!" అన్నాడు.

ప్రెసిడెంటుగారు నిదానంగా చూసేరు. "రేటెంతో తెలిసిందా"?

రవణయ్య "ఏమో!" అని పెదవి విరిచేరు.

ప్రెసిడెంటుగారు కాసేపు ఆలోచించారు. "సరే, ఆవలెల్లుండి వోట్లుగద, రేపు రాత్రికి మనంపోదాం. ఓపాలి మనోళ్ళందరిని జమచెయ్యి"

"రేపటి! ఇయ్యాళకి లోగ్గాడు. ఊరంత కట్టుకున్నాడు. రేపు మనకి చిప్ప... చిప్పే మిచ్చె..."

ప్రెసిడెంటుగారు విసుక్కున్నాడు. "చెప్పింది చెయ్యిబే! నోదిపెట్టకు" అన్నాడు.

\+ \+ \+

పోలింగు ముమ్మరంగా సాగింది. అక్కడ కూడా లోకనాథం పార్టీవాళ్ళ హడావుడేవుంది. రిక్షాల్లో బళ్ళలో మనుష్యుల్ని తీసుకురావడం. చాతగానివాళ్ళకి గొడుగులు పట్టడం. చల్లటి మంచినీళ్ళు అందించడం— ముత్తంమీద లోకనాథం పార్టీకి గెలుపు తప్పదు—అన్నట్లేవుంది.

కానయితే ఆశ్చర్యం ఏమంటే— ఫలితాలు ప్రకటించే సరికి- గెలుపు- స్వల్ప మెజారిటీ అయినా- ప్రెసిడెంటు పార్టీదే అయింది. లోకనాథం అండ్‌కోవారి జాడ ఎవరికీ తెలీదు— అడగనూ అడిగేవారు లేరు.

\+ \+ \+

ఆ రాత్రి—

గ్లాసులు గణగణల్లో.

సీసాల్లోంచి జారుతున్న తకతకలు కలిసిపోతున్నాయి. బుస్సుమనే సోడాలూ, క్రైమా వుండలు, ఆమ్లెట్లు మషాళా గుబాళింపులతో వాతావరణం అంతా మత్తుగా ఉంది. ప్రెసిడెంటుగారి అంతరంగికుల విందులో — లోకనాథం అంత కష్టపడ్డా. వోడిపోయిన కారణాలు చెప్పమని మరీ మరీ కోరడంచేత వారిలా అవధరించ సాగేరు.

"లోకనాథంగారు. మనమీద కతలన్నీ ఎన్నడైతే చెప్పటం శురూ చేసిందో, అప్పుడే అనుకున్న — పప్పుల కాలేసిందని...ఆడి సంగతెవడికి ఎరిక లేదని! మనతో ఉన్నప్పుడు చేసిన జులుం అంతా ఆళ్ళకి తెలీకనా, ఇదంతా వోట్ల ప్రచారం అని ఊర్లందరికి బాగనే ఎరిక!"

"ఆఁ!" అని నోరు తెరిచేదాక శ్రోత.

"అమ్మ బాబంటే ఎవడికి తెలదు! ముల్లు గ్రక్కవాలె."

మరి మనం గెలవకుంటే!'' మరో శ్రోత సందేహపడ్డాడు.

"టాపు పాడవు, పడుకుండి. కమ్మీ గొడుగులకు జెలవడూ...!'' అప్పుడే కైలాసంకన పడుతోంది రమణయ్యకి.

''అవునా!'' అన్నట్లు చూసేరు శ్రోతలందరూ - ప్రెసిడెంటుగారివైపు. ఆయన తల వూపినట్లే వూపి.

"ఇంకసలైన సంగతేందంటే —'' వోట్లు కొంటం నిషాలో లోగ్గాడొకటి మరిచిండు. అయిదు రూపాయలకి లొంగినోడు, ఆర్రూపాయ లిచ్చి నోడిదగ్గర, అయిదు రూపాయలి వాడిని మరిచిపోతాడని''

"ఓఁ!" అన్నారు శ్రోతలంతా ఒక్కసారే. ప్రెసిడెంటుగారు ఇంకా బొటయిపోలేదు. సిగరెట్ అంటించుకుని అగ్గిపుల్ల ఒక ఖాళీసీసాలో వేసేరు.

భగ్గుమంది.

ఆ మంట జ్ఞానజ్యోతీ, దాని దర్శనమాత్రం చేతనే కాలజ్ఞాన తత్వమంతా తలకెక్కినట్లు — శ్రోతలందరూ మరోసారి — మత్తుగా గ్లాసుల కొసం చేతులు జాచేరు.


దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము




హస్తప్రయోగం అవయవము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి. శుక్ల నష్టము, నపుంసకత్వము, ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు, కడుపునొప్పి, చెవుడు, పోస్టు ద్వారాకూడా చికిత్స చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల
డాక్టరు పి. కుమారస్వామి దేవర,
ట్రావెలర్స్ బంగళారోడ్, తెనాలి.

దాంపత్యంలో సుఖంలేని అసమర్థుడు.... ఏం చేస్తాడూ!... నిరాశ చెంది తన భార్యను సుఖపెట్టలేక సిగ్గుతో కుమిలిపోతూ వుంటాడు. కారణం! కొందరు బాల్యంలోనే కామవాంఛలకు గురియై మితిమీరి స్త్రీ సాంగత్యం చేయడంచేత. మరికొందరు చెడుస్త్రీ సాహవాసం చేయడంచేత, ఇంకొందరు హస్తప్రయోగాలకు అలవాటుపడివీర్యాన్ని నష్టపరచుకొని, జననేంద్రియబలం సన్నగిల్లి వక్రతలు ఏర్పడి. నపుంసకులై దాంపత్యంలో సుఖం అనుభవించలేక దిగులుపడుతూ వుంటారు. అట్టివారి దాంపత్యంలో తిరిగి ఆనందం చిగురించడానికి పరిశుభ్ర రక్తం, వీర్యం, నరముల పటుత్వం, దేహదారుఢ్యం, ఉత్సాహం, చురుకుదనం సమస్త అవయవములకు చక్కని బలం. ఉత్తాపనశక్తి అమిత భోగశక్తి అవసరం, ఇవన్నీ త్వరితగతిని సమకూర్చగల దివ్య ఔషధం కామరూపి లేహ్యం. స్వప్న స్ఖలనం నరముల బలహీనత అలసట. నిరుత్సాహం శీఘ్రస్ఖలనం మొదలగునవి మాన్పి పుష్కలమైన్న రక్తాన్ని. వీర్యాన్ని శరీరకాంతిని. నరముల పటుత్వాన్నిచ్చి తిరిగి యౌవనులుగా చేసి అపార శక్తినివ్వగల అపూర్వ ఔషధం. "కామరూపి లేహ్యం". వృద్ధులు, విద్యార్థులుకూడా వాడతగిన బలవర్ధక ఔషధం. వెల 2 నెలకు రు. 10-00 పోస్టు ఖర్చులు రు. 3-00





కాళ్ళలో ఆనెలకు: పాదములు నేలపై పెట్టి నడవలేక బాధపడుతూ. ఆనెలకు ఎన్నో మందులు వాడి నిరాశచెందిన వారు ఈ "బహిర్లేపన తైలం వాడిన ఆనెలు తిరిగి రాకుండా శాశ్వతంగా మాన్పును వెల పోస్టు ఖర్చులతో సహా రు. 6-25.

భరణీ అండ్ కో, పోస్టు బాక్సు నెం. 64, మద్రాసు—1